నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 337 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 24 సోమవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రమాదం స్థలికి చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు




నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 23 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) దోమలపెంట లోని జె.పి గెస్ట్ హౌస్ లో ఉన్నతాధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాధ్, ఐ. జి సత్యనారాయణ, అగ్నిమాపక డి.జి జి.వి నారాయణ రావు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్ ఎల్ బి సి పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు. జరిగిన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు. క్షతగాత్రుల వివరాలు ,వారి ఆరోగ్య పరిస్థితిపై మంత్రులు ఆరాతీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలంటూ అధికారులకు ఆదేశించారు. సొరంగం లోపల చిక్కుకున్నారని భావిస్తున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఆక్సిజన్ ను అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక సిబ్బంది, రిస్క్యూ టీంలు ఇప్పటికే రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలిలో ఉంటూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

## కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటోకాన్‌లో గౌని శ్రీనివాసులు సభ్యత్వం




నారాయణపేట, ఫిబ్రవరి 23, ( నగర నిజం ) నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం నారాయణపేట జిల్లాకు చెందిన గౌని శ్రీనివాసులు సీనియర్ మాస్టర్ కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటో ఖాన్ ఇండియా లో అఫ్లేషన్ తీసుకోవడం జరిగింది నారాయణపేట జిల్లాలో కరాటే ఫెడరేషన్ ఆఫ్ షోటో ఖాన్ క్లాసెస్ డెవలప్మెంట్ చేస్తానని చెప్పడం జరిగింది, కేఎఫ్ ఎస్ ఇండియా ప్రెసిడెంట్ జీకే గణేష్ మాస్టర్ గారు తెలంగాణ జర్నల్ సెక్రెటరీ మొహమ్మద్ తాజుద్దీన్ గారు అఫ్లేషన్ ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ఎం కిట్టు, షఫీ జి. నారాయణస్వామి కుందేలు వెంకటి హెచ్. ప్రభాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సింథటిక్ కెమికల్‌కు అనుమతులు ఇవ్వద్దు

- చిత్తనూరు విత్తనాల కంపెనీని రద్దు చేయాలి
- మరికల్ లో పోస్టర్ విడుదల
- నారాయణపేట జిల్లా కన్వీనర్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి. ఎస్.లక్ష్మయ్య



నారాయణపేట, ఫిబ్రవరి 23, ( నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీలో అమోనియం లాంటి 9 రకాల సింథటిక్ కెమికల్స్ లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని, ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, కోయిల్ సాగర్ పూర్తి ఆయకట్టు 52 వేల ఎకరాల వ్యవసాయానికి నీళ్లు ఇచ్చేవరకు ఈ కంపెనీకి నీళ్లు ఇవ్వద్దని, రైతులు, పోరాట కమిటీ ప్రతినిధులపై పెట్టిన రౌడీషీట్లను వెంటనే ఎత్తివేయాలని, రేపు చిన్నచింతకుంట మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం పేట జిల్లాలోని మరికల్ మండలంలోని వివిధ గ్రామాలలో పోస్టర్లు అతికించారు. అనంతరం మరికల్ పట్టణంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.కాలుష్యకారక చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయమని గత ముడు సంవత్సరాలుగా రైతులు ఉద్యమిస్తుంటే ఆ ఉద్యమాన్ని లాఠీచార్జి, అక్రమ కేసులతో జైలు నిర్బంధాలతో అణిచివేసి మళ్లీ ఆ కంపెనీ లోనే ప్రమాదకరమైన తొమ్మిది రకాల సింథటిక్ కెమికల్స్ ను ఏర్పాటు చేయడం కోసం కంపెనీ యజమాన్యం ప్రయత్నాలను నిరసిస్తూ సింథటిక్ కెమికల్స్ కు అనుమతులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రాంతం పూర్తిగా గాలి నీటి భూమి భూగర్భ జలాల కలుషితమై మనుషులు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలుపుతున్నాం.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము అధికారంలోకి వస్తే ఈ కంపెనీ రద్దు చేస్తామని బహిరంగంగానే ప్రకటించారు. కేవలం మద్దతు తెలిపిన వాళ్లేమో ఎమ్మెల్యేలయ్యారు వద్దని ఉద్యమించిన మేము రైతులు రౌడీషీట్లము ఎట్లా అయితం? అనేది స్థానిక ఎమ్మెల్యేలు చెప్పాల్సిన అవసరం ఉంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు. చిత్తనుర్ ఇథనాల్ కంపెనీ రద్దు పోరాట కమిటీపాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఎం.వెంకట్రాములు, ఎం. సుదర్శన్,ఎక్లస్పూర్ రైతుమండలి నాయకులు, రాంచెంద్రయ్య, మల్లేష్, మధు, కె ఎ ఎన్ పి ఎస్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




నారాయణపేట, ఫిబ్రవరి 23, ( నగర నిజం): హైదరాబాద్ లో ని జె ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ లో శ్రీమతి చిట్టెం సుచరిత రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ల కనిష్ఠ పుత్రుడు చిట్టెం పృథ్వీష్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, మరికల్ గ్రామ మాజీ సర్పంచ్ కే,గోవర్ధన్, కే.శ్రీనివాసులు, మరియు మక్తల్ నియోజకవర్గ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25 ట్రాక్టర్ల అక్రమ ఇసుక సీజ్ చేసిన అధికారులు

- గురకొండ గ్రామంలో ఇంటింటికి అక్రమ ఇసుక నిల్వలు
- ఆకస్మికంగా తనిఖీ చేసి,అక్రమ ఇసుక నిల్వలను సిజ్ చేసిన రెవెన్యూ అధికారి శరత్




ఫిబ్రవరి 23 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గూరకొండ గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా తరలించి నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర ఇసుక నిల్వలు ఉన్నట్లు రెవిన్యూ అధికారులకు సమాచారం అందింది.ఈ మేరకు రెవిన్యూ సిబ్బంది తనిఖీలు చేయగా సుమారు 25 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను గుర్తించినట్లు ఆర్ఐ తెలిపారు.ఇసుక నిల్వలను సీజ్ చేసి,నివేదికను రెవిన్యూ అధికారులకు అప్పగించినట్లు ఆర్ఐ శరత్ పేర్కొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన పెద్దతూప్ర

- మాజీ సర్పంచ్,గురుస్వామి చిటికెల వెంకటయ్య సారధ్యంలో ఘనంగా శివ మహా పడిపూజ
- శివ స్వాములకు ఇరుముడులు కట్టిన గురుస్వామి చిటికెల వెంకటయ్య
- వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శివ పార్వతుల వేషధారణ కళాకారులు
- వేడుకకు భారీగా తరలివచ్చిన జనం






రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(నగరనిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదిన వేడుకల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామం శివనామ స్మరణతో మారుమ్రోగింది. ముక్కంటిని కీర్తిస్తూ సాగిన భజన గీతాల హోరు మధ్యన ఒకవైపు శివ స్వాములు.... మరోవైపు మహిళలు పూనకాలతో ఊగిపోయారు. దీంతో పెద్దతూప్ర గ్రామం లో ఆదివారం నాడు ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మహాశివరాత్రి పర్వదిన వేడుకల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామంలో స్థానిక మాజీ సర్పంచ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య గురు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం నాడు శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దతూప్ర లోని ఆలయం వద్ద భారీ శివుడి విగ్రహం తోపాటు శివలింగాన్ని ప్రతిష్టించి అత్యంత భక్తి శ్రద్ధలతో శివ మహా పడిపూజను నిర్వహించారు. కళాకారుల బృందం ఆలపించిన భక్తి గీతాల మధ్యన పరమశివుడిని కొలుస్తూ శివ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి చిటికెల వెంకటయ్య శివ దీక్షలు చేపట్టిన 21 మంది శివ స్వాములకు ఇరుముడులు ధరింపజేశారు. శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పెద్దతూప్ర గ్రామంతో పాటు శివారు గ్రామాల నుండి జనం భారీగా ఈ వేడుకకు తరలి రావడంతో పెద్దతూప్ర గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

**• వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శివపార్వతుల వేషధారణ కళాకారులు**

మహా పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాకారులు శివపార్వతుల వేషధారణతో భక్తులను ఆకట్టుకున్నారు.ఒకవైపు మహా పడిపూజలో లీనమైన భక్తజనం పరమశివుడి ధ్యాసలో లీనమైపోయిన తరుణంలో... ఆది దంపతులే స్వయంగా దివి నుండి భువికి దిగివచ్చినట్లుగా శివ పార్వతుల వేషధారణతో కళాకారులు ప్రత్యక్షం కావడంతో అందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం చిటికెల వెంకటయ్య గురుస్వామి సారధ్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పరమ శివుడికి చిటికెల వెంకటయ్య గురుస్వామి మహా హారతి పట్టారు.

**• భక్తులకు అన్నదానం**

ఈసందర్భంగా శివ మహా పడిపూజ వేడుకకు తరలివచ్చిన వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.రవి, సి.యాదగిరి, మల్లేష్, ప్రవీణ్, ఆంజనేయులు, బొగ్గుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి బండార మహొత్సవాలు



**• ఘనంగా పూజలు**

నారాయణపేట, ఫిబ్రవరి 23, (నగరనిజం): నారాయణపేట జిల్లాలోని హనుమాన్ పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి బండార మహొత్సవాలు కన్నుల పండుగగా భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు స్వామివారిని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద బండార ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

## రంజాన్ పండుగ సందర్బంగా జామియ మసీద్ ముస్తాబు



**• కౌకుంట్ల మండల కేంద్రంలో రంజాన్ పండుగ ఏర్పాట్లు చేస్తున్న జామియ మసీద్ నిర్వాహకులు**

ఫిబ్రవరి 23 (నగరనిజం ప్రతినిధి): రంజాన్ పండుగతో ఆధ్యాత్మికత మరింత పెరుగుతుంది.ఇంకా పది రోజుల మిగిలి ఉండడంతో మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీద్ ముస్లిం సమాజం రంజాన్ మాసాన్ని స్వాగతించడానికి ప్రార్థన మందిరాలను ముస్తాబు చేస్తున్నారు.ఈ సందర్భంగా రంజాన్ ముస్లింల పవిత్ర మాసం. ఈ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టడం ఆనవాయితీ.ఈ మాసంలో పవిత్ర ఖురాన్ అవతరించింది.ఈ పండుగ క్రమశిక్షణ,దాతృత్వం, మతపరమైన ఆలోచనల కలయిక. తెల్లవారుజామున లేచి తిన్న తర్వాత రోజంతా ఉపవాసం ఉంటారు. మళ్ళీ సూర్య స్తంమంలోనే దీక్ష విరమిస్తారు. ఉదయం భోజనాన్ని సహార్ అని, సాయంత్రం భోజనాన్ని ఇఫ్తార్ అని అంటారు.ఇలా రోజుకు 13 గంటల పాటు అబద్ధాలు చెప్పకుండా, దూషించకుండా, అవమానించకుండా,కోపానికి గురికాకుండా,కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. ప్రతి ముస్లిం ఉపవాస దీక్షలు పాటిస్తారు. చెడు నుండి దూరంగా ఉండడం మరియు మంచిని అనుసరించడం, ఖురాన్ పటనం, దాని సారంశాన్ని అర్థం చేసుకోవడం ,అల్లాస్మరణ ,అల్లా ధ్యానం, అలవర్చుకుంటారు.ప్రతి ఒక్కరూ ఒకే సమయంలో కచ్చితంగా సమయాలను గమనించగలిగేలా సైరన్ మోగుతుంది. రోజు ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. సబే ఏ ఖదర్ రంజాన్ నెలలో 27వ తేదీ జరుపుకుంటారు.ఆ రోజు రాత్రి జాగారం ఉండి,ప్రార్థనలు చేస్తే 1000 నెలల పాటు నమాజ్ చేసినట్లు ముస్లింలు భావిస్తారు. ఈ సందర్భంగా ప్రార్థనల కోసం మసీదులను ముస్తాబుచేస్తున్నారు. రంజాన్ ముగిసే వరకు ప్రతిరోజు మసీదులో ఇఫ్తార్ విందులు నిర్వహించేందుకు అవసరమైన సౌకర్యాలు ఉంటాయని కౌకుంట్ల జామియా మసీద్ మత పెద్దలు షేక్ అబ్దుల్ జాంగిర్, రెహమాన్ అన్నారు.

## రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్




ఖమ్మం :ఫిబ్రవరి 23,(నగర నిజం ప్రతినిధి):రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్. పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్.అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆరేంపల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు.ం

## ఘనంగా చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



చౌటుప్పల్ ఫిబ్రవరి 23 (నగరనిజం) : చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల చౌటుప్పల్ వారి ఒకటవ వార్షికోత్సవ సంబరాలు శనివారం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం ఎంఈఓ ఈ గురువారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి. సతీష్ , రీజనల్ ఇంచార్జ్ ఎం.వెంకట్ రెడ్డి, రీజినల్ ఇంచార్జ్ ఎన్. రవీందర్ రెడ్డి,హైదరాబాద్ జోన్ హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఏ.రఘువంశీ, దిల్సుక్నగర్ జోన్ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి పి .కామేశ్వరి పాల్గొన్నారు.వేడుకలను పురస్కరించుకొని ఎంఈఓ ఈ గురువారావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతన విద్యా విధానాలను అనుసరిస్తూ విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే దిశలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు భావితరాల సైంటిస్టులకు ఇంజనీర్లకు డాక్టర్లకు మేధావులకు బాటలు వేసిన విద్యాసంస్థ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు 100% హాజరైన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత బాన్స్ , డీన్ దుర్గాప్రసాద్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి, అధ్యాపక బృందం పాల్గొని దిగ్విజయంగా మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

## సామినేని నాగమణికి నివాళుర్పించిన మాజీ ఎంపీ నామ

- మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం :ఫిబ్రవరి 23,( నగరనిజం ప్రతినిధి ): ఖమ్మం జిల్లా ముదిగొండ మండల మాజీ ఎంపీపీ, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే కాగా విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్ పోట్ల వెంకటప్రసాద్ బంక మల్లయ్య యాదవ్ ధనీయాకుల వీరాస్వామి కోటి అనంత రాములు తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్ కొత్తపల్లి నాగార్జున వీరబాబు కొమ్మూరి రమేష్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- అవగాహనా సదస్సులో డేవిడ్ రాజు మధుకర్,



ఖమ్మం: ఫిబ్రవరి 23,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం, ఫిబ్రవరి 23,(మాదిగలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు వచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని ఈటిఎండి ఫౌండర్ ఎఎం డేవిడ్ రాజు కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ పేర్కొన్నారు ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం మాదిగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహనా సదస్సు జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయని వాటిని తెలుసుకుని వినియోగించుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక రంగంలో రాణించడంపై అనేక ఉదాహరణలు ఉదహరించారు పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలను, కలిగే లాభాలను వివరించారు. డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంఈఎఫ్ నాయకులు గురుప్రసాద్ టిజిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జర్నలిస్టు నారపోగు వెంకటేశ్వరావు బాబు మోహన్‌రావు జెవిఆర్ బొక్కా దయాకర్ అనిల్ అంబేద్కర్ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌కె కన్వెన్షన్ హాల్ ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్ ఫిబ్రవరి 23 (నగరనిజం) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం నూతన హంగులతో ఏర్పాటు చేసిన బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛంను అందజేసి సన్నాయి స్వరాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బీ ఆర్ కే కన్వెన్షన్ హాల్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కన్వెన్షన్ యజమానులు భాను ప్రకాష్, ఖలీల్, రవిలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ్మా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల

**పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగర నిజం : వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో శనివారం నాడు గ్రాడ్యుయేషన్ డే ను పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మహమ్మద్ ఇస్మాయిల్, డాక్టర్ జహాన్ నారా పాల్గొన్నారు.అతిథిగా రెవరెండ్ డెన్నిస్ భాస్కర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రైమరీ విద్యలో దృఢంగా తయారవుతేనే ప్రాథమిక, ఉన్నత విద్యలో విద్యాభ్యాసం తేలిక అవుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ ప్రైమరీ విద్యను అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులకు ఇప్పుడు ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతికి వెళ్లిన వారికి ఇది ఒక గొప్ప రోజు అని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్లోని సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇది ఒక మైలురాయి అని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే నిజంగా అబ్బాయిలకు అమ్మాయిలకు మాత్రమే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఒక ఉత్తేజ కరమైన రోజు అన్ని గుర్తు చేశారు. ఇది పాఠశాల జీవితానికి కొత్త ఆరంభని సూచిస్తుందని ఆమె అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులకు కృతజ్ఞతతో ఉండాలని ఆమె సూచించారు. గ్రాడ్యుయేషన్ డే ప్రైమరీ విద్యను ముగించుకున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రైమరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థుల నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మల్క కొమరయ్యని ఆశీర్వదించండి.. అత్యధిక మెజారిటీతో గెలిపించండి

- నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్ )ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను ఆశీర్వదించి గెలిపించాలని, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అన్నారు. రాష్ట్రంలోని రైతులను, ప్రజలను ఇబ్బందుల పాలు చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు ఎలాంటి న్యాయం చెయ్యలేదన్నారు.కాబట్టి బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య ను గెలిపించాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమరయ్య అన్నారు.నిజామాబాద్ లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశం లో అయన మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో డిఎస్సీ వేయలేదని,. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యలకు ఫీజు రీయంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నరన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనకు వచ్చే ఎమ్మెల్సీ జీతాన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు వెచ్చిస్తానన్నారు.

## ఆనాడు కేసీఆర్ చేసిన అవమానాలు అనేకం

- టీఆర్ఎస్ కు పోటీ చేసే ముఖం లేక బరి నుండి తప్పుకుంది
- నమ్మకద్రోహి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పే టైమొచ్చింది
- బీజేపీ అభ్యర్థులు గెలిచిన వెంటనే కాంగ్రెస్ పై యద్ధ భేరీ మోగిస్తాం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బీజేపీదేనని సర్వే సంస్థలన్నీ తేల్చేశాయి
- గ్రాడ్యుయేట్లు, టీచర్లకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కామారెడ్డి ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్ )ఆనాడు కేసీఆర్ చేసిన అవమానాలు అనేకం టీఆర్ఎస్ కు పోటీ చేసే ముఖం లేక బరి నుండి తప్పుకుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ మోసాలపైనా యుద్ధం ప్రకటించినంనమ్మకద్రోహి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పే టైమొచ్చిందిబీజేపీ అభ్యర్థులు గెలిచిన వెంటనే కాంగ్రెస్ పై యద్ధ భేరీ మోగిస్తాంఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బీజేపీదేనని సర్వే సంస్థలన్నీ తేల్చేశాయి గ్రాడ్యుయేట్లు, కామారెడ్డిలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై బండి సంజయ్ నిప్పులు చెరిగారు. అర్ధరాత్రి బట్టలు మార్చుకునే టైమివ్వకుండా నన్ను అరెస్ట్ చేసి వేధించారుఅయినా బెదరకుండా పోరాడి కేసీఆర్ మెడలు వంచిన6 గ్యారంటీలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ తో ప్రజలకు ఒరిగిందేమిటి?కాంగ్రెస్ మోసాలపైనా యుద్ధం ప్రకటించినంనమ్మకద్రోహి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పే టైమొచ్చిందిబీజేపీ అభ్యర్థులు గెలిచిన వెంటనే కాంగ్రెస్ పై యద్ధ భేరీ మోగిస్తాంఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు బీజేపీదేనని సర్వే సంస్థలన్నీ తేల్చేశాయికాంగ్రెస్ లో పోటీ చేసే వాళ్లే లేక బయట నుండి వ్యక్తిని తెచ్చి బరిలో నిలబెట్టారు టీఆర్ఎస్ కు పోటీ చేసే ముఖం లేక బరి నుండి తప్పుకుందిబీజేపీని భారీ మెజారిటీతో గెలిపించి పోరాడే కార్యకర్తల్లో మనోధైర్యం నింపండిగ్రాడ్యుయేట్లు, టీచర్లకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజప్తిచేశారు. పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు అన్ని వర్గాల పక్షాన అలుపెరగని పోరాటాలు చేస్తున్న బీజేపీకి అండగా నిలిచేందుకు మళ్లీ సమయం వచ్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించి కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని కోరారు. తద్వారా పోరాడే కార్యకర్తలకు బలం చేకూర్చాలని విజప్తి చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్, స్థానిక బీజేపీ నేతలతో కలిసి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## విషప్రచారం నమ్మొద్దు.. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



సంగారెడ్డి ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్ )ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది..అడ్రస్ లేని ఫేక్ పేపర్లలో.. అడ్రస్ లేని ఫేక్ అకౌంట్లలో..సోషల్ మీడియాలో..అనేక రకాల విషప్రచారాలు చేస్తున్నారు.టీచర్లు, గ్రాడ్యుయేట్లు చాలా విజ్ఞులు..అన్ని విషయాల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉన్నారు.. ఇలాంటి కుట్రలు-కుతంత్రాలు, విషయ ప్రచారాలు, ఫేక్ వార్తలను నమ్మవద్దని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ టీచర్లు, గ్రాడ్యుయేట్లకు విజ్ఞప్తి చేసారు..ధీరుడు ఎప్పుడు బరిగేసి కొట్లాడుతారు.కుట్రదారులు, గెలవలేనివారు, సత్తా లేనివారు, ప్రజాక్షేత్రంలో పలుకుబడి లేని వారు మాత్రమే ఇలాంటి ఫేక్ వార్తలు ప్రచారం చేస్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డిలో మీడియాయతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజి రెడ్డి గారిని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొమరయ్య ను గెలిపించాలని కోరారు.

**● ఓర్వలేకనే కుట్రలు**

పార్టీ యంత్రాంగం, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ వ్యవస్థ అందరూ సీరియస్ గా ఇన్వాల్వ్ అయి సమన్వయంతో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నారు.దీన్ని చూసి ఓర్వలేక, తట్టుకోలేక, ఎట్లైనా చేసి ఓడగొట్టాలని కుప్రయత్నంలో భాగమే.. డబ్బులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారు,నాయకులను కించపరిచారు..అంటూ చేస్తున్న విష ప్రచారమన్నారు.

**● మోడీ దూరదృష్టిని చూడండి**

పట్టభద్రుల్లారా మోడీ నాయకత్వంలో 2024- 25 లో నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించాలనే ప్రయత్నం చేస్తున్నారు. 25- 26 బడ్జెట్లో కూడా నడుస్తున్న పరిశ్రమలకు మద్దతివ్వడం, కొత్తగా పరిశ్రమలు పెట్టుకునే వారికి, వ్యాపారం చేసేవారికి, స్టార్ట్ అప్ ల కోసం పెద్ద ఎత్తున రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న సందర్భం మీకు తెలుసు.నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం బీజేపీ కార్యాచరణ ప్రకటిస్తే.. కాంగ్రెస్ పార్టీ కేవలం మాటలు చెప్తుంది.అబద్ధాలాడి కాలం గడుపుతుంది.బిజెపి కమిట్మెంట్తో పనిచేస్తుందన్నారు.

**● కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది**

టీచర్ల విషయంలో 317జీవోను, జరిగిన అక్రమాలను సవరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు సవరించలేదు.ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా 15 నెలలుగా అందడం లేదు.చివరికి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. హెల్త్ కార్డులు ఇతర సమస్యల గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేసింది.మోసం చేసిన పార్టీకి ఓటు వేద్దామా ? పోరాటం చేయగలిగిన సత్తా ఉన్న బిజెపికి ఓటు వేద్దామా ఆలోచించండి.పట్టభద్రులు అంజిరెడ్డి గారికి,టీచర్లు కొమరయ్య గారికి..ఓటు వేసి గెలిపించాలని వినమ్రంగా విజ్ఞప్తి చేసారు. మేధావులారా, టీచర్లు, నిరుద్యోగ యువత..ఒకటికి నాలుగు సార్లు ఆలోచన చేయండి..ఈ సర్కార్ అంకుశం పట్టుకుంటే తప్ప సమస్యలు పరిష్కారం చేసేలా లేదు.పోరాటం చేసి మీ సమస్యలను పరిష్కరించే బిజెపికి అండగా ఉండాలని కోరుతున్నానాన్నారు.

## జ్ఞానులు, ధ్యానులు పట్టబద్రుల ఆశీర్వాదంతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు

- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



అదిలాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూ స్) జ్ఞానులు, ధ్యానులు పట్టబద్రుల ఆశీర్వాదంతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు అదిలాబాద్ జిల్లాలో జ్ఞానులు, ధ్యానులు, పట్టభద్రులు, సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టభద్రుల యొక్క భద్రత కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం భావితరాల భవిష్యత్తు కోసం ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని గెలిపించజూకవ్వాలన్నారు. పట్టబద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా అదిలాబాద్ కళాశాల ప్రాంగణంలో పట్టభద్రుల సమక్షంలో ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని అదిలాబాద్ జిల్లాలో ఉన్న పట్టబద్రులందరూ అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అత్యధిక మెజారిటీతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి గెలుపు కోసంఅందరూ కృషి చేయాలన్నారు. క్రమ సంఖ్య రెండు పై ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి పట్టభద్రుల యొక్క సంక్షేమం కోసం, ఉపాధి కల్పన కోసం పనిచేసే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టభద్రులందరూ ప్రత్యేక చొరవ తీసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క ప్రచారంలో పాల్గొన్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ సాయ గౌడ్, మెదక్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, యువ నాయకులు జయరాజ్, అదిలాబాద్ పట్ట బదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారాశిగుడాలో ఇరానీ నవాబ్ టీ సెంటర్‌ను ప్రారంభించిన బాస్ విజేత గౌతమ్ కృష్ణ



సికింద్రాబాద్ ఫిబ్రవరి 23 (నగరనిజం న్యూస్ ) వారాశిగుడా చౌరస్తా కి దగ్గరఅ ఇరానీ నవాబ్ టీ సెంటర్ ను బాస్ విజేత గౌతమ్ కృష్ణ ప్రారంభించారు. బిగ్ బాస్ 7 సెషన్ లో 13 వారాలు తో బయటికి వెళ్లి, తిరిగి వైల్డ్ కార్డ్ తో 8 వ సెషన్ లో టైటిల్ రన్నరప్ గా నిలిచాడు.. బిగ్ బాస్ విజేత గౌతమ్ కృష్ణ చేయుల మీదుహ రిబ్బన్ కటింగ్ బిగ్ బాస్ 7వ లో ఉత్రుతలూరించిన రుచి తాజ్ ఇరానీ నవాబ్స్ సీఈఓ గా ఉండి వారాశిగుడా లో 26వ టీ సెంటర్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రేటర్ వారిగూడ పద్మశాలి అధ్యక్షుడు బొమ్మ నరేందర్ , కడియాల కరుడుపాల్ , రమేష్ , రాజ్ గౌడ్ , రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రాళ్లపల్లి తండావాసి లా సబ్జెక్టులో జాతీయస్థాయి ఫెలోషిప్‌కు ఎంపిక



కొల్లాపూర్ ఫిబ్రవరి 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తాండకు చెందిన ఇస్లావత్ చిట్టమ్మ, భాస్కర్ ల కుమారుడు ఇస్లావత్ వెంకటేష్ లా సబ్జెక్టులో ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి ఫెలోషిప్‌కు ఎంపికై విశేష కీర్తిని సాధించారు. ఇతను ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాలలో ఐదు సంవత్సరాల ఎల్.ఎల్.బి అలాగే రెండు సంవత్సరాల ఎల్ ఎల్ ఎం పూర్తి చేసుకుని అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేసుకుంటూనే దేశవ్యాప్తంగా అనేక మంది అభ్యర్థులు పోటీ పడిన ఈ ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌ను గెలుచుకోవడం ద్వారా వెంకటేష్ విద్యా విశేష ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ ఎంపిక ద్వారా అతనికి పీహెచ్డీ అడ్మిషన్ అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఐదు సంవత్సరాల పాటు ఫెలోషిప్ అందుతుంది. నెలవారీ ఆర్థిక సహాయం, పరిశోధనకు అవసరమైన సౌకర్యాలు మరియు ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. లా రంగంలో అగ్రగామిగా ఎదగడానికి ఇది గొప్ప అవకాశం అని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ రాంప్రసాద్ మాట్లాడుతూ, వెంకటేష్ కృషి, పట్టుదల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. ఇది మా సంస్థకు గర్వకారణం" అని అన్నారు. వెంకటేష్ తన విజయంపై మాట్లాడుతూ, "నా మార్గదర్శకులు, కుటుంబసభ్యులు, మిత్రుల ప్రోత్సాహమే ఈ విజయంలో కీలకపాత్ర వహించాయని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా న్యాయ పరిశోధనలో ముందుకు సాగాలని నా లక్ష్యం" అని తెలిపారు. ఈ ఘనతను సాధించిన అతనికి కుటుంబసభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏడాదిలో...56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుంది

- గ్రాడ్యుయేట్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్దతుగా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి విస్తృత ప్రచారం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఫిబ్రవరి, 23,(నగర నిజం): కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు మార్గం సుగమవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పెద్ద ఎత్తున నోటిఫికేషన్లు వేయడంతో పాటు ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏడాదిలో 56వేల ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు నియామకాలు చేపడుతూ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించి పరిషమల స్థాపనకు నడుం బిగించినట్లు వివరించారు. కాగా పట్టణంలోని మహిళా భవనం వద్ద సూర్య నమస్కారాల బృందాన్ని, ప్రజ్ఞాపూర్ చెరువు కట్ట పైన, ఐఓసి గ్రౌండ్ వద్ద వాకర్లను కలిసి మరియు హౌసింగ్ బోర్డులో క్రీడా కారులతో కలిసి నరేందర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు సుకెందర్ రెడ్డి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, సమీర్, జంగం రమేష్ గౌడ్, శివ రెడ్డి, గాడిపల్లి శ్రీను, అజ్గర్, నేత నాగరాజు, దయాల యాదగిరి, అరుణ్, ప్రమోద్, సత్యం, శ్రావణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీగా వుట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) ని భారీ మెజార్టీతో గెలిపించాలి



- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి

సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి, 23,(నగర నిజం): సిద్దిపేట పట్టణంలోని శక్తి గార్డెన్ లో జరిగిన మెదక్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్)ని సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ పట్టభద్రుల ప్రచార సభలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన సమర్థుడైన వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి (అల్ఫోర్స్) మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో మూడు లక్షల రూపాయల ప్రమాద బీమా చేయిస్తానని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే లెక్చరర్ లకు కనీస వేతనం ఇచ్చే విధంగా కాలేజీ యజమాన్యాలతో మాట్లాడి ఇప్పిస్తానని తెలిపారు. పట్టభద్రులకు వారిదిగా ఉండి ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను ఒకే సంవత్సరంలో కల్పించి దేశంలోనే చరిత్ర సృష్టించేందని తెలిపారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఈ ప్రభుత్వం నెలకొల్పుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి కామన్ మెనూ డైటును ప్రారంభించి విద్యతో పాటు వారి ఆరోగ్యానికి ప్రభుత్వం చిత్తశుద్ధితోటి పనిచేస్తుందని రానున్న రోజుల్లో కూడా జాబ్ క్యాలెండర్ను పెట్టుకొని ఈ ప్రభుత్వం ఉద్యోగ కల్పన చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సిద్దిపేట ఇన్చార్జి పూజలహరి కృష్ణ , పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పండుగ సందర్భంగా ఆత్మీయుల ఇంట్లో విందుకి హాజరైన సోలిపేట సతీష్ రెడ్డి





అక్బర్ పేట భూంపల్లి మండలం, ఫిబ్రవరి, 23,(నగరనిజం): ఎనగుర్తి గ్రామంలో పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆత్మీయుల ఇంట్లలల్లో భోజన విందుకు హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, ఫిబ్రవరి, 23,(నగరనిజం): చిట్టాపూర్ గ్రామానికి చెందిన దర్కారి శ్రీనివాస్ చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు,ప్రజాప్రతినిధులు ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరు గ్రామంలో నకారేశ్వర స్వామి 500 సంవత్సరాల పురాతన దేవాలయాన్ని పునః ప్రారంభం

- ధ్వజ ,గణపతి, పార్వతి,నంది,శిఖర , ప్రతిష్ఠలో ధ్వజస్తంభంనికి వివిధ ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు చేశారు.







మొయినాబాద్ ఫిబ్రవరి 23( నగరనిజం) : మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నకారేశ్వర స్వామి 500 సంవత్సరాల దేవాలయాన్ని పునః ప్రారంభించి నూతన ఆలయంలో ధ్వజ ,గణపతి, పార్వతి,నంది,శిఖర , ప్రతిష్ఠలో భాగంగా నూతన ధ్వజస్తంభంనికి వివిధ ద్రవ్యాలతో మహాభిషేకం నిర్వహించి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి పాల్గొన్నారు రెండు రోజులు జరిగే పూజా కార్యక్రమానికి వచ్చే భక్తులకు అన్నదానం చేశారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు ధ్వజస్తంభం శిఖరానికి స్వచ్ఛమైన నీటితో పాలు నెయ్యి వంటి ద్రవాలతో అభిషేకం చేశారు వేద పండితులచే వేదోపచారాలు చేసి ధ్వజస్తంభం శిఖరాని ఊరేగించారు అనంతరం భక్తులకు నకారేశ్వర స్వామి వారి దర్శనం కల్పించారు బీజాపురం రుక్మారావు పంతులుగారి ఆధ్వర్యంలో వేద పండితులచే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు బీజాపురం భాను ప్రకాష్ శర్మ నాగరాజ్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజలో పాల్గొన్న వారిలో గున్నాల సుధాకర్ రెడ్డి ,జొన్నాడ సత్యనారాయణ, యాదయ్య, నర్సింహ్మా గౌడ్, సత్తయ్య మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్,గున్నాల గోపాల్ రెడ్డి, ఆంద్రూ, జేవంత్ తదితరులు పాల్గొన్నారు సహదేవ్ గౌడ్ సుభాష్ గౌడ్ దర్గా నరేందర్ ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వాయిస్తూ స్వామివారి ధ్వజస్తంభంరోహనం చేపట్టారు.

## డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కు కాలనీవాసుల విజ్ఞప్తి



వనపర్తి జిల్లా: నగర నిజం వనపర్తి, ఫిబ్రవరి 23:-డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజున వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఎర్రమట్టి రవాణాపై ఉక్కుపాదం

- టాస్క్ ఫోర్స్ ఎస్పై ప్రశాంత్ వర్ధన్









వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగర నిజం : వికారాబాద్ జిల్లా అక్రమ ఎర్ర మట్టి తరలిస్తే ఉక్కు పాదం మోపనున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు . ఎస్పీ కె. నారాయణ రెడ్డి,ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు మోమిన్ పేట్ మరియు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చెయ్యడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్పై ప్రశాంత్ వర్ధన్ తెలియజేయడం జరిగింది. అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరం పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు , ఒక జేసీబీ ని సిజ్ చేసి మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని టాస్క్ ఫోర్స్ ఎస్పై తెలియజేశారు.

## ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఇచ్చిన మాటకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలి
- ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్ కుమార్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం) : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ఉచిత బస్ పాస్, పెన్షన్, ఆరోగ్య శ్రీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు నెలకు రూ.30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులకు ఆరోగ్య భీమా రూ.20 లక్షల వరకు ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కేసిఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని, ఉద్యమకారుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క నాయకుడికి సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులు నాటి నుండి నేటి వరకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులను సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువత చెడు అలవాట్లకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు

- మద్యపానానికి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి
- యువత క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు దోహదం
- వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు
- ప్రతి గ్రామీణ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి
- నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ డాక్టర్ రాజునాయక్
- నందివనపర్తి గ్రామంలో ఎన్పీఎల్ - 4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- వీఆర్ ఫౌండేషన్ పట్ల వెల్లువెత్తుతున్న అభినందనలు







ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (నగరనిజం) : యువత చెడు అలవాట్లకు పోయి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. యువత కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో వీఆర్ ఫౌండేషన్ నిర్వహించిన ఎన్పీఎల్ – 4 క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని వైపున్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆటల పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి, తేటలు పెరుగుతాయన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు, ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయట పడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. గ్రామంలోని యువతను ఇలాంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వీఆర్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. అనంతరం మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రీడాకారులకు, యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వీ ఆర్ ఫౌండేషన్ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. అంతకుముందు వర్త్యవత్ రూప్లీబాయి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీఆర్ ఫౌండేషన్ సేవల పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అనంతరం ముఖ్య అతిధులుగా హాజరైన వారిని డాక్టర్ రాజునాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్ ఫౌండేషన్ నిర్వహకులు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ఇబ్రహీంపట్నం మాజీ చైర్మన్ భరత్ కుమార్, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు జెర్కోని రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, కాజు మొహమ్మద్, వర్త్యవత్ గణేష్ నాయక్, గ్రామస్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న భీమ్ భరత్

- అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టర్ కు ఆర్థిక సహాయం
- మానవత్వం చాటుకున్న చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన బీమ్ భరత్.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23 నగర నిజం : వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం ఏక్ మామిడి గ్రామానికి చెందిన నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా రిపోర్టర్ మహేందర్ అనారోగ్యానికి గురయ్యాడు. అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు . మహేందర్ కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా ఇంట్లోనే చికిత్స అందిస్తున్నారు. కొంత కోల్కున్నప్పటికీ ఇంకా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం వృతిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న జర్నలిస్టులు అనేకమంది తీవ్ర అనారోగ్య సమస్యలలో ప్రమాదాల బారిన పడి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని భీమ్ భరత్ చెప్పారు. మహేందర్‌కు ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. వారికి కొంత ఆర్థిక సహాయం చేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జి పామేన భీమ్ భరత్. తాను చేసింది చిరు సహాయమే అయినప్పటికీ వారికి కొంత తోడ్పాటు గా ఉంటుందని ఇతరులు కూడా సహాయం చేసేందుకు దోహదపడుతుందని భీమ్ భరత్ తెలిపారు. భీమ్ భరత్ తో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.



# ఛాంపియన్ ట్రోఫీలో పాకిస్తాన్‌పై భారత్ గెలిచిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు

- ప్రజ్ఞాపూర్ హిందూ యువత ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 23,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ చౌరస్తా వద్ద హిందూ యువత ఆధ్వర్యంలో ఛాంపియన్ ట్రోఫీలో పాకిస్తాన్ పై భారత్ ఘనవిజయం సాధించిన సందర్భంగా టపాకాయలు కాల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్ధం మహేష్, రొట్టెల రవీందర్ ,భాస్కర్, కాటు కళ్యాణ్ ,మెతుకు కరుణాకర్, సృజన్, లక్ష్మణ్ ,రాజు, రంజిత్, వినయ్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కన్వెన్షన్‌లో తాండూర్ లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

- సమాజ సేవ చేయడంలో నేనున్నానని అంటున్న
- లయన్స్ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్
- లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగరనిజం,తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 23 : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో స్థాపించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూర్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భమున గోల్డెన్ జూబ్లీ వేడుకలను తాండూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౄ%లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు ఆధ్వర్యంలో గత 50 సంవత్సరాల నుంచి పేద,మధ్య తరగతి ప్రజలకు అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రస్తుతములయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. అనంతరం క్లబ్ డిస్టిక్ గవర్నర్ డి కోటేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ పూర్తి చేసుకున్న సందర్భంగా లైన్స్ క్లబ్ ద్వారా చేసిన సేవలను అభినందించారు. ఇక ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, లయన్స్ క్లబ్ కు సొంత భవనంను ఏర్పాటు చేసిన వెంటనే భవనంలో డయాలసిస్, కంటి వైద్య పరికరాలు మిగతా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.రాబోయే అధ్యక్ష కార్యదర్శులు కూడా తమ వంతుగా భవనాలు నిర్మాణానికి కృషి చేయాలని, అదే విధంగా ప్రజలకు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలు అందించే విధంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ..చిన్న వయసులోనే సమాజంలో సేవ చేయాలని తపన ఉన్న నన్ను గుర్తించి క్లబ్ సభ్యులు తోడ్పాటు అందించి ఈ స్థాయికి తీసుకురావడం జరిగిందని, సమాజ సేవ చేయడంలో నేనున్నానని ఈ సందర్భంగా అన్నారు. లయన్స్ క్లబ్ నందు కోశాధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా విధులు నిర్వహించడం జరిగిందని అన్నారు. 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీనా అధ్యక్షతన జరుపుకోవడం జీవితంలో మధురానుభూతి అని అన్నారు. సమాజంలో సేవచేసే భాగ్యం కల్పించిన క్లబ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ కు తోడ్పాటు అందించిన వారందరికీ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మరోవైపు 50 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో క్లబ్ కు ఆర్థికంగా సహకారం అందించిన తాటికొండ ప్రభాకర్ గుప్తకు క్లబ్ నిర్వాహకులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్లు స్వప్న పరిమళ్, కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, వాసవీ మహిళ సంఘం అధ్యక్షురాలు కోట్రిక నాగలక్ష్మీ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ ఫస్ట్ వైస్ గవర్నర్ మ హేందర్ కుమార్, సెకండ్ వైస్ గవర్నర్ సురేష్ జాజ్ఞాని, రీజీయన్ చైర్మన్ అశోక్ కుమార్, పీడీజీ రమేష్ చంద్ర పండిత్, కమిటి కో చైర్మన్ సల్లా దామోదర్, క్లబ్ సీనీయర్ సభ్యులు ఓం ప్రకాష్ సోమాని, రాజ్ గోపాల్ సర్దా, శరణు, జోన్ చైర్మన్ యెద్రామి బసన్నప్ప, క్లబ్ కార్యదర్శి వీర ప్రసాద్, కోశాధికారి అసద్ అలీ, లయన్స్ క్లబ్ సభ్యులు, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారికే స్థానిక సంస్థల్లో బీఫామ్ అందజేయాలి -కాంగ్రెస్ నాయకులు అశోక్ -



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ జరగబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పీటీసీ, సర్పంచ్, కాంగ్రెస్ పార్టీకీ సంబంధించిన ఎ పదవులు అయినా 2023 కానీ సంవత్సరంలో జరిగిన ఎంఎల్ఏ ఎలాక్షన్ లో కష్టపడ కార్యకర్తలకు ఇవ్వాలి ఒకవేళ ఇవ్వని ఎడలా సీఎం రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గారిని కలిసి పార్టీకీ కష్టపడిన కార్యకర్తలకు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకువెళ్తాం అని కాంగ్రెస్ నాయకులు అశోక్ మీడియా తో తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు



మెదక్ బ్యూరో/ నగర నిజం: సంగారెడ్డి జిల్లా.జిల్లా అధికారులు శాసనమండలి ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉండడంతో ఫిబ్రవరి 24, 2025 (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదివారం ప్రకటించారు. ప్రజలు ఈ ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఊటుపల్లిలో మహిళ అదృశ్యం





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(నగరనిజంప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊటుపల్లిలో ఓ మహిళ కనిపించకుండా అదృశ్యమయింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకటించారు. సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... మహబూబ్నగర్ జిల్లా వనపర్తి ప్రాంతానికి చెందిన మణెమ్మ (28) అనే మహిళ కుటుంబ సమేతంగా బతుకు తెరువు కోసం వలస వచ్చి శంషాబాద్ మండలంలోని ఊటుపల్లిలో నివాసముంటున్నారు. అయితే మణెమ్మ భర్త భాస్కర్ ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటాడు. ఈ నేపధ్యంలో ప్రతిరోజు మాదిరిగానే జనవరి 31వ తేదీన భాస్కర్ ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకోవడానికి సంగారెడ్డి కి వెళ్లాడు. ఈ మేరకు వెళ్లిన పని ముగించుకొని ఫిబ్రవరి 2వ తేదీ నాడు తిరిగి సంగారెడ్డి నుండి ఊటుపల్లి గ్రామానికి వచ్చాడు. అయితే ఇంట్లో తన భార్య మణెమ్మ కనిపించకపోవడంతో భార్య ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో వెతికాడు. అయితే ఎంత వెతికినా భార్య మణెమ్మ జాడ లభించలేదు. అయితే 20 రోజుల అనంతరం మణెమ్మ క్షేమంగా ఇంటికి చేరుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా మణెమ్మ మరోసారి ఇల్లు వదిలి వెళ్లిపోవడంతో ఆమె భర్త భాస్కర్ భార్య ఆచూకీ కోసం ఎంతగానో గాలించాడు. అయినప్పటికీ భార్య ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. తప్పిపోయిన మణెమ్మ 5.2 హైట్ ఎత్తు, చామన చాయ రంగు తో బ్లూ కలర్ నైటీ డ్రెస్ ధరించి ఉందని సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. అయితే మణెమ్మ అదృశ్యంపై ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# -శివ దీక్షలు సఫలీకృతం కావాలి -
## చిటికెల వెంకటయ్య గురుస్వామి

- పెద్దతూప్ర నుండి శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరిన 21 మంది శివ స్వాములు
- శివుడి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న చిటికెల వెంకటయ్య





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(నగరనిజం ప్రతినిధి):పరమ శివుడి కృపతో శివదీక్ష బూనిన శివ స్వాముల దీక్షలు సఫలీకృతం కావాలని పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య గురుస్వామి ఆకాంక్షించారు.పరమశివుడి ఆశీస్సులతో అన్నదాతలతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.మరోవైపు మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర లో శివ దీక్షలు చేపట్టిన 21 మంది శివ స్వాముల బృందం పెద్దతూప్ర నుండి పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలానికి బయలుదేరారు. ఈ మేర కు ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వీరు శ్రీశైలం క్షేత్రంలో బోలా శంకరుడిని దర్శించుకోవడం ద్వారా శివ దీక్షలు విరమించనున్నారు. ఇరుముడుల అనంతరం మాట్లాడిన చిటికెల వెంకటయ్య గురు స్వామి... గడిచిన 1993 నుండి పెద్దతూప్ర గ్రామంలో శివ మాలలు ధరిస్తున్నట్లు ప్రకటించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పవిత్ర శివమాలలు ధరించడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. శివయ్య కృపతో శివ స్వాముల దీక్షలు సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు. మరోవైపు పరమశివుడి ఆశీస్సులతో ప్రజలతో పాటు రైతులు సుభిక్షంగా ఉండాలని వేడుకుంటున్నట్లు చిటికెల వెంకటయ్య గురుస్వామి పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పెద్దతూప్ర గ్రామంలో 1993 నుండి శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతి ఏటా శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని దిగ్విజవంతంగా కొనసాగించడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ చిటికెల వెంకటయ్య గురుస్వామి కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు ప్రతి ఏటా శివ మహా పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేడుకకు హాజరవుతున్న భక్తులకు అన్నదానం నిర్వహించడానికి సహకరిస్తున్న వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అప్పుల బాధతో కుటుంబం అదృశ్యం

- శంషాబాద్ (మం)లోని నర్కూడ లో ఘటన
- కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(నగరనిజం ప్రతినిధి):అప్పుల బాధతో ఓ కుటుంబం కనిపించకుండా అదృశ్యమైన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ లో కలకలం రేపింది. ఓ వ్యక్తి తన భార్యా పిల్లలతో అదృశ్యం కావడంతో అతని కుటుంబ సభ్యులు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు... మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్ వివాహం అయ్యాక ఏడాది పాటు అక్కడే నివాసమున్నాడు. అయితే ఆ తరువాత తన అత్తగారి ఊరు అయిన హైదరాబాదులోని కర్మన్ ఘాట్ ప్రాంతానికి వెళ్లిన సుదర్శన్ ఏడు సంవత్సరాల పాటు అక్కడే నివాసం ఉన్నాడు. అయితే కర్మన్ ఘాట్ ప్రాంతంలో తెలిసిన వారి వద్ద అప్పులు చేసిన సుదర్శన్ అక్కడి నుండి భార్యా పిల్లలతో శంషాబాద్ గ్రామానికి మకాం మార్చాడు. అక్కడ కూడా సేమ్ సీన్ రిపీట్ కావడంతో శంషాబాద్ నుండి నర్కూడ గ్రామానికి షిఫ్ట్ అయ్యాడు. అయితే మూడు సంవత్సరాల పాటు నర్కూడలో కాపురం పెట్టిన సుదర్శన్ లో ఎలాంటి మార్పు రాలేదు. అంతేకాకుండా అక్కడ కూడా తెలిసిన వారి వద్ద ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేశాడు. దీంతో అక్కడి నుండి కూడా సుదర్శన్ బిచానా ఎత్తేశాడు. ఈ క్రమంలో తనకు సుదర్శన్ 2 లక్షలు బాకీ ఉన్నాడని ప్రభాకర్ అనే వ్యక్తి సుదర్శన్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి వాకబు చేశాడు. దీంతో కంగారుపడ్డ సుదర్శన్ కుటుంబ సభ్యులు శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామానికి వచ్చి ఎంక్వయిరీ చేయగా సుదర్శన్ నివాసముండే గదికి తాళం వేసి ఉంది. ఈ నేపథ్యంలో సుదర్శన్ భార్యా పిల్లలు కల్పించడం లేదంటూ అతని సోదరుడు దుద్యాల భాను ప్రకాష్ ఆదివారంనాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తన సోదరుడు సుదర్శన్ తో పాటు అతని భార్య తేజస్విని, ఇద్దరు కుమారులు అదృశ్యమయ్యారని అతను పోలీసులకు సమాచారం అందించాడు. భాను ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నట్లు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకటించారు. అదృశ్యమైన వ్యక్తులకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ రూరల్ పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి
- పసుమాములలో మహిరా మార్బుల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం ) : ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి అన్నారు. వేసవిలో చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆదివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని పసుమాముల గ్రామంలో మహిరా మార్బుల్స్ ఆండ్ గ్రానైట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేసవి కాలంలో దాహంతో ఉన్నవారికి దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలంతా దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని ప్రయాణికులకు, ప్రజలకు, బాటసారులకు అందించడం ఎంతో పుణ్యం అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా పెరిగిందని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవిలో 24 గంటల పాటు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. బాటసారులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన మహిరా మార్బుల్స్ ఆండ్ గ్రానైట్స్ నిర్వాహకులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మహిరా మార్బుల్స్ ఆండ్ గ్రానైట్స్ నిర్వహకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకుర్మ సత్తయ్యకు వింటేజ్ హెూమ్స్ కాలనీ వాసుల సత్కారం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం ) : డీసీసీబీ, సహకార సంఘాల పదవీ కాలాన్ని 6 నెలలు పొడిగించిన సందర్భంగా టీజీకాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను తుర్కయంజాల్ వింటేజ్ హెూమ్స్ కాలనీ ప్రతినిధులు ఆదివారం తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి, సహకార సంఘాల అభివృద్ధికి కొత్తకుర్మ సత్తయ్య చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రజా సంక్షేమానికి అనునిత్యం పాటుపడుతున్న కొత్తకుర్మ సత్తయ్య కృషి అమోఘం అన్నారు. రానున్న రోజుల్లో కొత్తకుర్మ సత్తయ్య మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కాలనీ ప్రతినిధులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కాలనీ వాసులు నర్సింహా రెడ్డి, అశోక్, భిక్షం, వింటేజ్ హెూమ్స్ కాలనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేయడం సరికాదు

- కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్ని మోసపూరిత హామీలే
- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం ) : బీఆర్ఎస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందని, అటువంటి బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు లాలగారి జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. బీఆర్ఎస్ పరిపాలనలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి అనేక కంపెనీలు, కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధికి కృషి చేసిన ఘనత మంచిరెడ్డి కిషన్ రెడ్డికే దక్కిందన్నారు. కేసిఆర్ పాలనలో ఇబ్రహీంపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోకుండా వెనుక పడిపోయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను ఎంతగానో పరిష్కరించారని గుర్తు చేశారు. 14 నెలల కాలంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్ని సార్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్నాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. నేడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ధరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలను మోసం చేయడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 ( నగరనిజం ) : ఉచిత కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతగానో దోహదపడతాయని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఉచిత కంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. అవసరం ఉన్నవారు కండ్లద్దాలను తీసుకోవాలన్నారు. అనంతరం నాయిని వెంకటేశ్వర్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పి.క్రుపేష్, మాజీ ఎంపీటీసీ భరత్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కస్తూరి నరేందర్ ముదిరాజ్

- చౌదరి గూడ మల్లన్న గుట్టకు 7 లక్షలతో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్, కరెంటు స్తంభాలు ఏర్పాటు
- చౌదరిగూడ మల్లన్న గుట్ట లో ఘనంగా మల్లన్న జాతర

వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని చౌదరిగూడ మల్లన్న గుట్ట లో కరెంటు సమస్య పరిష్కారానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్. ఈ మేరకు ఏడు లక్షల వ్యయంతో మల్లన్న గుట్టపై విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తో పాటు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి కరెంటు సమస్యను పరిష్కరించారు కస్తూరి నరేందర్ ముదిరాజ్. దీంతో చౌదరిగూడ గ్రామానికి చెందిన యాదవ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ను నేతలు ఘనంగా సన్మానించారు. శంషాబాద్ మండలం లోని చౌదరిగూడ మల్లన్న గుట్ట లో ఆదివారం నాడు మల్లన్న జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కస్తూరి నరేందర్ ముదిరాజ్ మల్లన్న గుట్టపై కరెంటు సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ స్పెషల్ ఫండ్ నుండి 7 లక్షలు వెచ్చించి మల్లన్న గుట్టపై విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తో పాటు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయించి కరెంటు సమస్యను పరిష్కరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు మల్లన్న జాతర వేడుకలకు హాజరైన కస్తూరి నరేందర్ ముదిరాజ్ మల్లన్న గుట్టపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ను యాదవ సంఘం నేతలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కరెంటు సమస్యను పరిష్కరించినందుకు కస్తూరి నరేందర్ ముదిరాజ్ కు వారు కృతజ్ఞతలు చెప్పారు.మల్లన్న స్వామికి కస్తూరి నరేందర్ ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు మల్లన్న జాతర ఉత్సవాలకు హాజరైన కస్తూరి నరేందర్ ముదిరాజ్ తో పాటు పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మానవత్వం చాటుకున్న మహేశ్వరం, సిఐ




మహేశ్వరం ఫిబ్రవరి 23 (నగరనిజం) :తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఆదివారం రాష్ట్రమంతటా జరిగింది, బందోబస్తులో భాగంగా మహేశ్వరం సీఐ తన సిబ్బందితో మహేశ్వరం మండల పరిధిలోని మన్ సాన్ పల్లి డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేశారు. అక్కడ ఓ అమ్మాయి ఎగ్జామ్ సెంటర్ అడ్రస్ ఎక్కడో తెలియక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన సిఐ వెంకటేశ్వర్లు. అమ్మాయి దగ్గరికి వెళ్లి హాల్ టికెట్ చూసి అడ్రస్ మహేశ్వరం రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కందుకూరులో ఉంది అని తెలుసుకున్న ఆయన తన వాహనాన్ని ఇచ్చి అమ్మాయిని క్షేమంగా సమయానికి కందుకూరు ఎన్నారై కాలేజ్ లో ఉన్న ఎగ్జామ్ సెంటర్లో వదిలిపెట్టారు. దీంతో ఆ తల్లి కూతురు సమయానికి ఎగ్జామ్ సెంటర్ కు తీసుకువెళ్లినందుకు సిఐ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రకాంత్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం




ఖిల్లా రామ్‌మందిర్ మండలం / నగర నిజం :టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఖిల్లా రామ్‌మందిర్ మండలం 9వ డివిజన్ లో మండల అధ్యక్షుడు కోడూరు నాగరాజు, ఎక్స్ కార్పొరేటర్ సాయివర్ధన్,ఎస్టి మోర్చా మండల ప్రెసిడెంట్ రాథోడ్ సుందర్ సింగ్ , బీసీ మోర్చా మండల అధ్యక్షుడు పొట్టేవారు మారుతి,ఎస్సీ మోర్చా నాయకులు చంద్రకాంత్ ఆధ్వర్యంలో ప్రచారం,ప్రచారంలో భాగంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి సెక్రటరీ కేశిరెడ్డి పద్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ కాట విజయ గౌడ్, ఠాకూర్ పింకీ సింగ్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధలింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం చేతుల మీదుగా కోటి పంచాక్షరీ మంత్రం పుస్తకావిష్కరణ




హైదరాబాద్/నగర నిజం : నిర్వికల్ప సమాదిస్తులైన శ్రీ సిద్ధలింగ మహా స్వాముల వారి జాతర మహోత్సవం – 2025, మహాతపస్వి శ్రీ 3వ సిద్ధలింగ మహా స్వాముల వారి 60వ పుణ్యారాధన షష్ట్యబ్ది మహోత్సవం లో భాగంగా ప్రగతిశీల వీరశైవ సేవ సమాజం అధ్యక్షులు డాక్టర్ చింది బద్రీనాథ్, మలక్పేట అధ్యక్షులు విశ్వ లింగాయత్ మ్యారేజ్ బ్యూరో సిర్వాకులు పసారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వారిని కలిసి బసవ డైరీ, కోటి పంచాక్షరీ మంత్రం పుస్తకాలను వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదే మాదిరిగా మక్తల్ మార్కెట్ చైర్మన్ శ్రీ శివ శ్రీ లక్ష్మారెడ్డి, పులిమామిడి గ్రామ సర్పంచ్ శివ శ్రీ సూరయ్య గౌడ్, జడ్పిటిసి ఎంపిటిసి మక్తల్ పులిమామిడి ఈ పంచాక్షరి మంత్రం పుస్తకాలను అందజేయండి జరిగింది.



# సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్, బౌద్ధ నగర్ డివిజన్లో బస్తీ పర్యటన...

## పాల్గొన్న ఎన్ ఎస్ యు ఐ మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్

## గత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలు




నగర నిజం/ సికింద్రాబాద్:సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ లో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ బస్తీ ప్రజలకు ఫిర్యాదు మేరకు, ఇంజనీరింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ విభాగాల అధికారులతో బౌద్ధ నగర్, అశోక్ నగర్, సంజీవ నగర్, వివిధ కాలనీలు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజల సమస్యలు స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని చెబుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రిగా, ఉపసభాపతిగా పనిచేసి కూడా నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారు. నేను బస్తీలో పర్యటిస్తుంటే ఎక్కడ చూసిన ప్రజలు వాళ్ళయొక్క సమస్యలు చెబుతున్నారు. తమ సమస్యలు పరిష్కారం దొరకలేదని చెబుతున్నారు. ఈ యొక్క సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, ఎలక్ట్రికల్ విభాగం, వాటర్ వర్క్స్ విభాగం అధికారులతో చర్చించి చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అమర్నాథ్ గౌడ్, షకీల్ బాయ్, వహీద్, బబ్లు, శ్రీకాంత్, లడ్డు, అలీమ్, నాయకులు, కార్యకర్తలు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియాలో 100% సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క ప్రజా నాయకుడు మంద కృష్ణ మాదిగ

## మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాధించిన విజయాలు - ఫలితాలు...

**1) ఎస్సీ వర్గీకరణ - సక్సెస్ -**
**2)ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ - సక్సెస్**
**3) హృద్రోగ చిన్నారుల ఉచిత ఆపరేషన్ - సక్సెస్**
**4) ఆరోగ్యశ్రీ - సక్సెస్..**
**5) వికలాంగుల పెన్షన్లు - సక్సెస్**
**6) వృద్దులు , వితంతువుల పెన్షన్లు - సక్సెస్**
**7)రేషన్ కోటా బియ్యం పెంపు - సక్సెస్**
**8) తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం - సక్సెస్.**
**9) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్ట పరిరక్షణ - సక్సెస్**
**10) అత్యాచారాల నిరోధక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు - సక్సెస్**

**ఈ పది అరుదైన అద్భుతమైన ఉద్యమ ఘట్టాలు...**

**ఫలితాలు: - లబ్దిదారులు**

1) ఎస్సీ వర్గీకరణ సాధించడం వల్ల 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి,లక్ష మంది విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు లభించాయి.

2) ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ లు సాధించడం వల్ల వేలాది మంది దళిత గిరిజన ఉద్యోగస్తులు తమ శాఖల్లో పదోన్నతులు పొంది ఉన్నత స్థాయికి ఎదిగారు.

3) గుండె జబ్బుల చిన్నారుల పోరాటం ద్వారా ప్రభుత్వం ద్వారా 2 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆపరేషన్ లు జరిగాయి.రెండు లక్షల మంది చిన్నారుల ప్రాణాలు నిలబడ్డాయి....

4) ఆరోగ్యశ్రీ ద్వారా 9 కోట్ల మంది నిరుపేద తెలుగు ప్రజలకు లబ్ది చేకూరుతుంది. కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా పొందడంతో పాటు ప్రాణాలు కాపాడుకొని ఆరోగ్య భద్రతను పొందుతున్నారు.

5) వికలాంగుల పెన్షన్ ల సాధించడం ద్వారా తెలంగాణలో 8 లక్షల ఆంధ్ర ప్రదేశ్ లో 12 లక్షల మంది వికలాంగులకు లబ్ది చేకూరింది . దాదాపూ 20 లక్షల మంది ఆత్మగౌరవంతో పెన్షన్ పొందుతూ గౌరవంగా జీవించే ఉన్నత స్థితి కలిగింది

6) వృద్దులు, వితంతువుల పెన్షన్ ల ద్వారా తెలంగాణలో 30 లక్షల మందికి ,ఆంధ్రప్రదేశ్ లో సుమారుగా 40 లక్షల మంది మొత్తం 70 లక్షల మంది వృద్దులు, వితంతువులు పెరిగిన పెన్షన్లు అందుకొని లబ్ది పొందారు.. ఇతరుల మీద అధారపడకుండా గౌరవంతో జీవిస్తున్నారు.

7) తెల్ల రేషన్ కార్డు ద్వారా బియ్యం కోటా పెరగడం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 3 కోట్ల 38 లక్షల నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూరింది.. పేద వాడికి కడుపు నిండా మెతుకుకు ఉపయోగపడింది.

8) తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం జరిగిన పోరాటం వల్ల సుమారు 500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది..దాని వల్ల కుటుంబానికి 10 లక్షల డబ్బుతో పాటు ఒకరికి ఉద్యోగం, మూడు ఎకరాల భూమి లభించింది.అమరుల త్యాగం వృథాగా పోలేదు,ఎవరి మీద ఆధారపడకుండా వారి కుటుంబాలు గౌరవంగా జీవించే స్థితి కలిగింది.

9) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం వల్ల దేశ వ్యాప్తంగా కోట్లాది మంది దళిత గిరిజన ప్రజలు సాంఘిక భద్రతను పొందుతున్నారు.అగ్రకుల అహంకార శక్తుల నుండి రక్షణ కోసం పురుడుపోసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కొన్ని కుట్రల జరిగి ప్రమాదంలో పడితే జాతీయ స్థాయిలో ఉద్యమం చేసి పరిరక్షించడం జరిగింది.

10) తెలంగాణ రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న హత్యలు అత్యాచారాలను నిరోధించడానికి పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన ఫలితంగా 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పడ్డాయి.దాని వల్ల హత్యలకు అత్యాచారాలు గురైన వందలాది మంది మహిళలకు న్యాయం జరిగింది. దోషులకు శిక్షలు పడ్డాయి. మహిళలకు సాంఘిక భద్రత కలిగింది.

ఇరవై ఏళ్ల క్రితం రద్దు కాబడిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తిరిగి డిల్లి స్థాయిలో పోరాడి మళ్ళీ సాధించడం జరిగింది.దాని ఫలాలు వంద తరాలకు అందబోతున్నాయి.ఇలా చెప్పుకుంటే అనేక పోరాటాలు , అనేక ఫలితాలు ఉన్నాయి.అందులో ప్రధాన ఘట్టాలను మాత్రమే పైన పేర్కొనబడినవి.గత ముప్పై ఏళ్ల కాలంలో ఎంచుకున్న అంశం మీద నిర్ణయం తీసుకొని, దాని సాధనకు కార్యాచరణ చేపట్టి , ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేసి ప్రతి డిమాండ్ ను సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ గారిది...

మంద కృష్ణ మాదిగ గారు ఒక్కసారి టార్గెట్ పెట్టుకున్నాడంటే సాధించదాక వదిలిపెట్టలేదు..

అందుకే ఇండియాలో వంద శాతం సక్సెస్ రేట్ ఉన్న ఒకే ఒక్క నాయకుడు మంద కృష్ణ మాదిగ మంద కృష్ణ మాదిగ చేతిలో అధికారం లేదు, పదవీ లేదు,కానీ కేవలం ఉద్యమ శక్తితోనే కోట్లాది మంది ప్రజలకు లబ్ది చేకూర్చాడు.

కులంతో,మతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వానిది..నేటి ఆధునిక భారతదేశంలో ఉద్యమ శక్తితో, పోరాట పటిమతో ఎన్నో విజయాలు సాధించి , వాటి ఫలాలు కోట్లాది ప్రజలకు అందించిన ఒకే ఒక్క నాయకుడు శ్రీ మంద కృష్ణ మాదిగ మాత్రమే.....ఇలాంటి చరిత్రకు పద్మశ్రీ ఒక ఉపశమనం మాత్రమే....ఈ చరితకు , ఈ ఘనతకు దక్కాల్సింది, చెందాల్సింది ఎంతో ఉంది......ప్రజలు ఆ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని ఆశిస్తున్నాం...

**గోవిందు నరేష్ మాదిగ**
**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి**

# కోహెడ సమీకృత మార్కెట్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు త్వరలోనే మంజూరు - డైరెక్టర్ సురేంద్రమోహన్




కోహెడ/నగరనిజం: కోహెడలో నిర్మించబోయే నూతన సమీకృత మార్కెట్‌కు త్వరలోనే పరిపాలన అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె.సురేంద్రమోహన్ (ఐఏఎస్) తెలిపారు. ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపనను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసియా ఖండంలోని అత్యుత్తమ సమీకృత మార్కెట్‌గా దీన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

### ప్రాంత పరిశీలన సమీక్ష సమావేశం

ఆదివారం నాడు ప్రభుత్వ ఆదేశాలతో డైరెక్టర్ సురేంద్రమోహన్ కోహెడ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఇతర అధికారులున్నారు. డిపిఆర్ ప్రణాళిక ప్రకారం ఎక్కడ, ఎలా కట్టడాలు నిర్మించాలనే అంశాన్ని పరిశీలించారు. అనంతరం బాటసింగారం పండ్ల మార్కెట్‌కు వెళ్లి, అక్కడి క్రయవిక్రయాలను, దిగుమతులు, ఎగుమతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులు, వినియోగదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో త్వరలోనే కోహెడ మార్కెట్‌కు పరిపాలన అనుమతులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, కొద్ది రోజుల్లోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

### అధునాతన సదుపాయాలతో 200 ఎకరాల్లో రూ. 2900 కోట్ల ప్రాజెక్ట్

కోహెడ సమీకృత మార్కెట్ ప్రాజెక్ట్‌ను 200 ఎకరాల విస్తీర్ణంలో రూ. 2900 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. మార్కెట్‌లో పండ్లు, పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, మాంసాహార ఉత్పత్తులు, పూలు తదితర వ్యాపారాల కోసం అవకాశం కల్పించనున్నారు. రైతులు, వినియోగదారులు, వర్తకులకు అసౌకర్యం కలగకుండా, అత్యున్నత స్థాయి సదుపాయాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఉత్పత్తులను భద్రపరచేందుకు అధునాతన కోల్డ్ స్టోరేజిలను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం నడుస్తున్న బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్లో అనేక ఇబ్బందులు ఉండటంతో, వాటిని అధిగమించేందుకు కోహెడ మార్కెట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, జిల్లా మార్కెటింగ్ రిజిస్టర్ రియాజ్, కోహెడ మార్కెట్ కన్సల్టెంట్ ఉమామహేశ్వర రావు, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, మార్కెట్ సెక్రటరీ ఎల్. శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, నరసింహ, జైపాల్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, గణేష్ నాయక్, వెంకటేశం గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



























సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 23 (నగరనిజం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పూర్వ ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, విజయరావు, పురుషోత్తం రాజు, వేణు, శాస్త్రి, సలీమా, వనజ, పద్మ, నాగభూషణ్, అమర్, యాదగిరి, వీరయ్య తదితరులు పాల్గొని, విద్యార్థులకు సద్విధేయత, నైతిక విలువల గురించి సూచనలు అందించారు. వారి ఉపన్యాసాలు విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించాయి.పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, పాత జ్ఞాపకాలను స్మరించుకున్నారు. పూర్వ విధ్యార్థినులు,విధ్యార్థులు-జి. కవిత, కె. సంధ్య రాణి, ఎస్. యాదమ్మ, పి. పద్మ, డి. మంజుల, ఎన్. రజిత, డి. ప్రేమలత, వై. వనజ,
వి. జయచిత్ర, వి. విజయలక్ష్మి, సి. హెచ్ . మల్లమ్మ, జి. అండాలు , బి. లలిత, టి. కృష్ణం రాజు,
జె. చంద్ర శేఖర్, కె. రామూర్తి, ఎ. పురుషోత్తం,
జె. పాపయ్య, పి. స్వామి, సి. హెచ్ . రఘు, వి. విష్ణువు, వి. గణేష్, వి. లింగస్వామి, ఎ. దశరధ, ఐ. శ్రీను, బి. వెంకటేశం, జి. బిక్షం ,
జి. వెంకటయ్య, ఎం. వెంకటేష్,
జి. వెంకటయ్య,ఎం. వెంకటేష్,
ఎ. సత్యనారాయణ,ఎండి . అమీరుద్దీన్, జి. పెంటయ్య ,కె. ముత్యాలు,,టి. కృష్ణమూర్తి ,వై. సత్తిరెడ్డి,బి. భాస్కర్ రెడ్డి,ఎస్. శిశుపాల్ రెడ్డి ,బి. మల్లేష్ఎ. శంకర్ కుమార్,ఎం. శంకర్, ఎ. లక్ష్మణ్,ఎం. లాలూ,కె. వెంకటేశం,ఎస్డీ . గాలిబ్,బి. గోపాల్,బి. ముత్యాలు,ఎం. నవీన్ రెడ్డి,వి . రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు అందించిన విద్యా బోధన తమ జీవితాల్లో ఎలా ఉపయోగపడిందో వివరించారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సమ్మేళనాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమం ముగింపులో ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేసి, ఒక మంచి జ్ఞాపకాన్ని మిగిల్చుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు స్కూల్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందించాలని నిర్ణయించుకున్నారు. స్కూల్ కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ వంటి సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా తోడ్పాటు అందించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులకు గుర్తుగా సన్మానించి, వారికి శాలువాలు అందజేశారు. కార్యక్రమం ఆనందోత్సాహపూర్వకంగా సాగింది.అంతేకాక, పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే విధంగా స్కాలర్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని సంకల్పించారు. విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు తాము అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థుల విజయాలను చూసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం మదుర జ్ఞాపకాలతో, కలిసి భోజనం చేసి, సమ్మేళనాన్ని ఆనందంగా ముగించారు.అనంతరం, విద్యార్థులు తమ స్కూల్ గురించి మరిన్ని అభివృద్ధి ప్రణాళికలను చర్చించారు. విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్కూల్ ఆవరణలో మరింత ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని కల్పించేందుకు మొక్కలు నాటాలని సంకల్పించారు. పూర్వ విద్యార్థుల ఈ చొరవకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో స్కూల్ అభివృద్ధి కోసం విరాళాల సేకరణ చేపట్టి,
మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని నిశ్చయించారు. ఈ సమ్మేళనం వారందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.



**1993-1994**



**2025**